క్లుప్తంగా

అభివృద్ధి పనులు వేగిరపర్చండి



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

సాక్షి, భీమవరం: నియోజకవర్గంలో సీఎం డెవలప్‌మెంట్ నిధులు, గడపగడపకు నిధులతో ప్రస్తుతం చేస్తున్న పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ అభివృద్ధి పనులకు సంబంధించి గురువారం రాత్రి ఆయన క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. సచివాలయ భవనాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేశామని, మీ భవనాలలో ఇప్పటికే సచివాలయ వ్యవస్థ పాలన ప్రారంభమైందన్నారు. మరి కొన్ని చోట్ల భవన నిర్మాణాలు చివరి దశకు చేరుకున్నాయని వెల్లడించారు. ఈ సమీక్ష సమావేశంలో డీఈ స్వామినాయుడు, జేఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు ఉపాధి హామీ ప్రజావేదిక

ఉండి: ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీలు గ్రామగ్రామాన పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రజావేదిక కార్యక్రమాన్ని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఏవీ అప్పారావు గురువారం చెప్పారు. గత ఏడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది మార్చి వరకు ఆయా గ్రామాల్లో జరిగిన పనులపై సామాజిక తనిఖీలు నిర్వహించి గుర్తించిన అంశాలు, తనిఖీ వివరాలు ఈ సభలో వివరిస్తారన్నారు.

వీరవాసరం పీహెచ్‌సీ తనిఖీ

వీరవాసరం: వీరవాసరం పీహెచ్‌సీని డీఎంహెచ్‌ఓ డాక్టర్ మహేశ్వరరావు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. లేబర్ రూమ్, ల్యాబ్, థియేటర్ పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. అలాగే వీరవాసరంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, పల్లపువీధిలో అంగన్‌వాడీ సెంటర్‌లను పరిశీలించారు. ఆయన వెంట వైద్యాధికారి డాక్టర్ పీఎస్ఎన్ రాజు ఉన్నారు.

దుస్తుల బహూకరణ

భీమవరం అర్బన్: గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని ఆర్డీవో దాసి రాజు అధికారులకు సూచించారు. దిరుసుమర్రులో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి సర్వే చేసిన వలంటీర్లు, సచివాలయ సిబ్బందికి గురువారం ఆర్డీవో దాసి రాజు అభినందించి దుస్తులు బహుమతిగా అందించారు.

ఆకివీడులో షూటింగ్ సందడి

ఆకివీడు: ఆకివీడు మార్కెట్ సముదాయంలో గురువారం సినిమా షూటింగ్‌తో సందడి నెలకొంది. విశ్వ జాగృతి మూవీస్ బ్యానర్‌పై పోసింశెట్టి మురళీ సమర్పణలో మృత్యువు చిత్ర సన్నివేశాలు చిత్రీకరించారు. బలరాం, మధు హీరో హీరోయిన్‌లుగా మణికంఠ దర్శకత్వంలో చిత్రం నిర్మిస్తున్నట్లు మురళీ చెప్పారు. చిత్ర సన్నివేశాల్ని భీమవరం, విస్సాకోడేరు, రాజమండ్రి, పెనుగొండ ప్రాంతాల్లో చిత్రీకరించామన్నారు. స్థానిక డైలీ మార్కెట్‌లో ఒక సన్నివేశం చిత్రీకరణను స్థానికులు పలువురు ఆసక్తిగా తిలకించారు.

స్టేషన్‌లో రికార్డులు మాయం?

ఉండి: ఉండి స్టేషన్‌లో పలు కేసుల రికార్డులు అదృశ్యమయ్యాయంటూ వచ్చిన సమాచారంపై ఉన్నతాధికారులు గురువారం తనిఖీలు చేసినట్లు తెలిసింది. పలు కేసులపై స్థానిక పోలీసులను ఆరా తీసినట్లు సమాచారం. దీనిపై డీఎస్పీ శ్రీనాథ్‌ను వివరణ కోరగా తమ పరిశీలనలో స్టేషన్‌లో అన్ని రికార్డులు సవ్యంగానే ఉన్నాయని చెప్పారు.

ఇంటింటికీ నూరుశాతం సంక్షేమమే లక్ష్యం



భీమవరంలో ధ్రువీకరణ పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



కాళ్లలో ధ్రువీకరణ పత్రాన్ని అందిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్



దిరుసుమర్రులో ఓ వ్యక్తికి సర్టిఫికెట్ అందిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



పాములపర్రులో సర్టిఫికెట్లు అందిస్తున్న ఇన్‌చార్జి తహసీల్దార్ ఎస్‌వీఎస్ నాయుడు, అధికారులు



మొగల్లులో మహిళకు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న తహసిల్దార్ షేక్ హుస్సేన్

భీమవరం (ప్రకాశం చౌక్): ప్రజలే దేవుళ్లని, ఎన్నికల మ్యానిఫెస్టోని ఒక భగవద్గీత, ఒక ఖురాన్, బైబిల్‌లా భావించి ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఈ నాలుగేళ్ల కాలంలో 99 శాతానికి పైగా అమలు చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. జగనన్న సురక్ష పథకంలో భాగంగా గురువారం పట్టణంలోని 3, 14, 29 వార్డుల్లో జరిగిన క్యాంపుల్లో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్ని లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రజలకు నూటికి నూరు శాతం చేరాలని లక్ష్యంతో అర్హత కలిగి కూడా పథకాలు అందుకోలేని వారి కోసం నూతనంగా జగనన్న సురక్ష కార్యక్రమం తీసుకువచ్చారన్నారు. లబ్ధిదారులు ఎక్కడికి వెళ్లనవసరం లేకుండా వారి ఇంటికే వలంటీర్లు, సచివాలయ సిబ్బందిని పంపించి పథకాలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరించడంతో పాటు వారికి అవసరమైన సర్టిఫికెట్ల కోసం కూడా దరఖాస్తులు స్వీకరించడం అనంతరం జరిగే క్యాంపుల్లో వాటిని అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సంక్షేమం, సర్టిఫికెట్లు లబ్ధిదారుల ఇంటికే వస్తున్నాయన్నారు. ప్రజలు జగనన్న సురక్ష క్యాంపులను సదుపయోగం చేసుకుని సమస్యల పరిష్కారంతో పాటు అవసరమైన సర్టిఫికెట్లను పొందాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నేర్చవేర్చకుండా చంద్రబాబు ప్రజలను మోసం చేశాడని, మరోసారి చంద్రబాబు ఆయన దత్తపుత్రుడు పవన్ కల్యాణ్‌తో కలిసి అనేక హామీలను ఇస్తున్నారని, దయచేసి ప్రజలు చంద్రబాబును, పవన్ కల్యాణ్‌ను నమ్మవద్దని ఆయన హితవు పలికారు. రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల, పార్టీ పట్టణ కన్వీనర్ తోట భోగయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏఎస్ రాజు, జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు కోడే యుగంధర్, జేసీఎస్ కన్వీనర్లు నల్లం రాంబాబు, గాదిరాజు తాతారాజు, చెల్లబోయిన సూర్యప్రకాష్, మాదిరెడ్డి శ్రీనివాస్, పైపూరి సూరిబాబు, అల్లూరి నాగవల్లి పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి మేలు

భీమవరం అర్బన్: ప్రతి కుటుంబానికి మేలు చేయాలనే సదుద్దేశంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తాపత్రయపడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. దిరుసుమర్రులో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా గురువారం అర్హులైన లబ్ధిదారులకు వివిధ సర్టిఫికెట్లను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పథకాలకు వివిధ సర్టిఫికెట్లకు సంబంధించి ఎవరైనా సంక్షేమ లబ్ధి చేకూరకపోతే వారికి కూడా అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇంటింటికి వెళ్లి జనన, మరణ, కుల, ఆదాయ, ఫ్యామిలీ ధ్రువీకరణ పత్రాలు, రేషన్, కౌలు తదితర 9 రకాల సర్టిఫికెట్లను జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అందిస్తున్నామన్నారు. ఈ పత్రాలను భద్రపరుచుకుంటే విద్యార్థులకు జగనన్న విద్యా కానుక, విద్యా దీవెన, చేయూత, అమ్మ ఒడి తదితర ప్రభుత్వ పథకాలు ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. ఆర్డీవో దాసిరాజు మట్లాడుతూ 1,260 వివిధ రకాల సర్టిఫికెట్లను అందజేస్తున్నామన్నారు. తహసీల్దార్ వై.రవికుమార్, ఎంపీడీవో వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యులు కాండ్రేగుల నరసింహరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, సర్పంచ్ కోళ్ల బాలకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు తేలి జోసెఫ్ రవికుమార్, కేతా నాగమణి, వేటుకూరి రంగరాజు, ఇందుకూరి వెంకట్రామరాజు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి సీఎం జగన్ కృషి

కాళ్ల: రాష్ట్రంలో మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. మండలంలో కాళ్ల, పెదఅమిరం గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిలుగా పీవీఎల్, ఆర్డీఓ దాసిరాజు పాల్గొన్నారు. ఆ కార్యక్రమాల్లో ప్రజలకు అవసరమైన, దరఖాస్తు చేసుకున్న సర్టిఫికెట్స్ అక్కడికక్కడే అందజేశారు. పీవీఎల్ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు, రైతులకు అవసరమయ్యే పత్రాలను అప్పటికప్పుడే అందిస్తున్నామన్నారు. అధికారులు ఆయా గ్రామాల్లో ప్రజల వద్దకే వెళ్లి వారికి అవసరం అయ్యే సర్టిఫికెట్స్ అందించే బృహత్తర కార్యక్రమం ప్రవేశపెట్టారని కొనియాడారు. మళ్లీ వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయితేనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. జెడ్పీటీసీ సభ్యులు డొక్కు సోమేశ్వరరావు, గ్రామ సర్పంచ్‌లు డొక్కు సోమేశ్వరరావు, బందా విజయ, కాళ్ల, కోపల్లె సొసైటీల అధ్యక్షులు సుంకర భోగేశ్వరరావు, వేగేశ్న జయరామ కృష్ణంరాజు, జవ్వాది సత్యనారాయణ, గంటా బాలు, గనిశెట్టి పండరీ కాంక్షుడు, వడ్డీ కాసులు, అబ్బులు, కృపావరం, తహసీల్దార్ కృష్ణారావు, ఎంపీడీవో జి.స్వాతి పాల్గొన్నారు.

జనంతో జగనన్న సురక్ష సభలు కళకళ

ఉండి: మండలంలో నిర్వహిస్తున్న జగనన్న సురక్ష సభలు జనంతో కళకళలాడుతున్నాయి. గురువారం పాములపర్రు, చిలుకూరు గ్రామాల్లో జగనన్న సురక్ష సభలను ఇన్‌చార్జి తహసీల్దార్ ఎస్‌వీఎస్ నాయుడు, ఎంపీడీవో ఏవీ అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. పాములపర్రులో 799, చిలుకూరులో 731 చొప్పున వివిధ విషయాలపై ధ్రువీకరణ పత్రాలను అధికారులు లబ్ధిదారులకు అందజేశారు. చిలుకూరులో విద్యుత్ లోటల్టేజీ సమస్య పరిష్కారం కొరకు, ఇళ్లస్థలాల కొరకు, ఉండి రోడ్డు నుంచి గరగపర్రు వయా చిలుకూరు రోడ్డు పునఃనిర్మాణం చేపట్టాలంటూ ప్రజల నుంచి వినతులు అందినట్లు అధికారులు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్‌లు కేశన శాంతకుమారి, పెన్మత్స అంజనీదేవీ, ముదునూరి సోమరాజు, రుద్దరాజు పరమేశ్వరరాజు, చేకూరి బోసురాజు, జగనన్న సురక్ష కార్యక్రమాల కన్వీనర్ బులుసు వెంకటరామకృష్ణ, ముదునూరి కొండరాజు, వర్రే పైడియ్య, దానం విద్యాసాగర్, మహేష్, అధికారులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

పాలకోడేరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు మంచి అవకాశం అని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ షేక్ హుస్సేన్, ఎంపీడీవో మురళీగంగాధరరావు అన్నారు. గురువారం మోగల్లు, పాలకోడేరులో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో వారు పాల్గొని లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పత్రాలు ఈ రోజు అందుకున్నామని లబ్ధిదారులు సంతోషంగా చెప్పారు. సర్పంచ్ ఇంజేటి మరియమ్మ, ఎంపీటీసీ సభ్యులు కాటూరి శాంతకుమారి, పెన్మత్స వెంకటలక్ష్మి, కొత్తపల్లి స్వాతి, కునాదరాజు వెంకట నాగలక్ష్మి, దెందుకూరి వెంకటరాజు, ఆర్ఐ నాగభూషణం రావు, పంచాయతీ కార్యదర్శులు వెంకటరాజు, సిహెచ్ రమాలీల, సచివాలయ కార్యదర్శులు మహాలక్ష్మి, పి శ్రీవిద్య, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ధ్రువీకరణల కోసం ఆఫీసుల చుట్టూ తిరగక్కర్లేదు



అయిభీమవరంలో ధ్రువపత్రం అందజేస్తున్న దృశ్యం

ఆకివీడు: నాడు ఆఫీసుల చుట్టూ ధ్రువపత్రాల కోసం ప్రజలు కాళ్లు అరిగేలా తిరిగేవారని, అయినా ధృవపత్రాల మంజూరుకూ సవాలక్ష వివరాలు అడిగి, లంచం ఇస్తేనే కాని సర్టిఫికెట్‌లు ఇచ్చేవారు కాదని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. ఆకివీడు సచివాలయం-1, అయిభీమవరం సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. పీవీఎల్ మాట్లాడుతూ ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేసే దుస్థితి నుంచి ప్రజలను రక్షించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్ ఏర్పాటు చేశారని చెప్పారు. మీ ఇంటికి వచ్చి పథకాలు, అవసరాలు తీరుస్తున్న సీఎం జగనన్న పరిపాలన కావాలా, లంచాలు, అక్రమాలు, దారుణాలతో కూడిన గత ప్రభుత్వాలు మళ్లీ రాష్ట్రాన్ని పరిపాలించాలో ప్రజలే తేల్చుకోవాలని పీవీఎల్ చెప్పారు. అయిభీమవరంలో మంచినీటి సమస్య పరిష్కారానికి త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు. నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమవతి, మాజీ ఎంపీపీ గొట్టుముక్కల బాబ్జీరాజు, కనుమూరి ఆనందవర్మ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు వేగేశ్న వెంకట్రాజు, వైస్ చైర్మన్లు పుప్పాల పండు, వంగా జ్యోత్స్న, కమిషనర్ జి.కృష్ణమోహన్, తహసీల్దార్ విజయలక్ష్మి, సచివాలయ 12వ వార్డు కౌన్సిలర్ కట్టా రవీంద్రనాథ్ ఠాగూర్ పాల్గొన్నారు.





అద్భుతమైన పథకం 'జగనన్న సురక్ష'

వీరవాసరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్న పథకాలతో పాటు ఎంతో అద్భుతమైన జగనన్న సురక్ష పథకాన్ని అమలు చేస్తున్నారని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు అన్నారు. గురువారం నందమూరి గరువు, నవుడూరులో జరిగిన సురక్ష సభలలో ఆయన పాల్గొని మాట్లాడారు. పిల్లల చదువులకు సంబంధించి ముందుగానే అన్ని సర్టిఫికెట్లను కూడా సిద్ధం చేసుకునేలా జగనన్న సురక్ష పథకాన్ని వైఎస్ జగన్ ప్రభుత్వం ఈనెల 28వ తేదీ వరకు అమలు చేస్తోందన్నారు. అన్ని వర్గాల అభివృద్ధికి కష్ట పడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ప్రజల మద్దతు పూర్తిగా ఉందన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ మాటలను ప్రజలు విశ్వసించరని, 2024 ఎన్నికల్లో వారికి భంగపాటు తప్పదన్నారు. అనంతరం పిల్లలకు సర్టిఫికెట్లను అందించారు. పార్టీ మండల కన్వీనర్ గూడూరి ఓంకార్, గొలగాని సత్యనారాయణ, మానుకొండ ప్రదీప్‌కుమార్, మేకల కొండ, నల్లమిల్లి రేణుక పాల్గొన్నారు.

పెంపుడు కుక్కలకు రేబిస్ టీకాలు

సాక్షి, భీమవరం: జూనోసిస్ డే సందర్భంగా పట్టణంలోని పశు వైద్యశాలలో గురువారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పెంపుడు కుక్కలకు యాంటీ రాబిస్ టీకాలు వేశారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె.మురళీకృష్ణ, డీఎంఅండ్‌హెచ్‌ఒ డాక్టర్ మహేశ్వరరావు మాట్లాడుతూ పెంపుడు కుక్కలకు యజమానులు తప్పనిసరిగా టీకా మందును వేయించాలన్నారు. అనంతరం 345 పెంపుడు కుక్కలకు టీకాలు వేశారు.

జూనోసిస్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఉండి: జూనోసిస్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు అన్నారు. గురువారం ఉండి పశువైద్యశాలలో ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా గేదెలు, కుక్కలకు టీకా వేశారు.

సదరం స్లాట్ బుకింగ్స్ ప్రారంభం

ఉండి: ఈ ఏడాది జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలకు సంబంధించిన సదరం స్లాట్ బుకింగ్స్ గురువారం నుంచి ప్రారంభమైనట్లు ఎంపీడీవో ఏవీ అప్పారావు చెప్పారు. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి ఈ సేవా కేంద్రాలు, గ్రామ సచివాలయాల్లో ఎక్కడైనా స్లాట్ బుక్ చేసుకోవచ్చని తెలిపారు. స్లాట్ బుక్ చేసుకున్న సుమారు 14 రోజులలో దరఖాస్తుదారునికి ఫోన్ వస్తుందని, సంబంధిత ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవచ్చని తెలిపారు.

రజక చెరువులను కాపాడాలి

ఆకివీడు: రజక చెరువుల్ని కాపాడాలని, రజక వృత్తి కొనసాగించే విధంగా రజకులు కృషి చేయాలని రజక కార్పొరేషన్ డైరెక్టర్ రేవూరి గోగురాజు, ఉమ్మడి జిల్లా రజక సంఘ అధ్యక్షులు చిలకలపల్లి కట్లయ్య పిలుపునిచ్చారు. మండలంలోని కోళ్లపర్రు గ్రామంలో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ రజక చెరువులు అన్యాక్రాంతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత రజకులపైన, సంబంధిత గ్రామ పంచాయతీలపై ఉందని చెప్పారు.

ఎఫ్‌సీఐ ఆవశ్యకతపై అవగాహన

ఆకివీడు: భారత ఆహార సంస్థ ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతుందనే విషయమై గురువారం స్థానిక ఎఫ్‌సీఐ గోదాముల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సంస్థ అధికారులు అవగాహన కల్పించారు. ఎఫ్‌సీఐ ద్వారా బియ్యం సేకరణ, నిల్వలు, గోదాముల నిర్వహణ, రవాణా, మద్దతు ధరలు, తదితర వాటిపై విద్యార్థులకు డిపో మేనేజర్ రాకేష్ కంచేటి అవగాహన కల్పించారు.

మావుళ్లమ్మకు సారె సమర్పణ

భీమవరం (ప్రకాశం చౌక్): శ్రీమావుళ్లమ్మ అమ్మవారికి ఆషాఢమాసం సందర్భంగా గురువారం పట్టణానికి చెందిన కొప్పర్తి ప్రభాకర్‌రెడ్డి, వాణి దంపతులు సారె సమర్పించారు. పలు రకాల పిండి వంటలు, స్వీట్లు, పసుపు కుంకుమ, చీర, జాకెట్టు సారెగా సమర్పించారు.

గడపగడపకు నిధులతో సమస్యల పరిష్కారం



దుంపగడపలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న పీవీఎల్

ఆకివీడు: గ్రామాల్లోని ప్రధాన సమస్యల పరిష్కారానికి గడపగడపకు మన ప్రభుత్వం నిధులు ఎంతగానో దోహదపడుతున్నాయని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు చెప్పారు. మండలంలోని దుంపగడప గ్రామంలోని తిమ్మరాజు, బోసురాజు, పల్లెపాలె ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.13 లక్షలు, రైల్వే గేటు వద్ద నుంచి అబ్బన్న వీధి వరకూ పంచాయతీ నిధులు రూ.4.50 లక్షలు, గడపగడపకు నిధులు రూ.7 లక్షలతో మొత్తం రూ.11.50 లక్షలతో పక్కా డ్రెయిన్ నిర్మాణానికి గురువారం పీవీఎల్ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు చోట్ల డ్రెయినేజీ, రోడ్ల సమస్యలున్నాయన్నారు. కాలనీల్లో డ్రెయినేజీ సమస్య తీవ్రంగా ఉందని పీవీఎల్ చెప్పారు. త్వరలో వాటి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ మోటుపల్లి గంగాధరరావు మాట్లాడుతూ గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు రూ.40 లక్షలు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్న పీవీఎల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సమితిగా ఉన్నప్పుడు గ్రామంలో తిమ్మరాజు కాలనీని నర్సింహరాజు తండ్రి తిమ్మరాజు ఐదు ఎకరాల్లో ఏర్పాటు చేసి పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు, నంద్యాల సీతారామయ్య, వాడపల్లి జగన్, అంబటి రమేష్, కొట్టు ఆంజనేయులు, అట్లూరి సంజయ్, కొట్టు మాణిక్యాలరావు, కోయ అయ్యన్న, కురెళ్ల పోలు, తవిటినాయుడు, పీ. సీతారామరాజు, బలరామరాజు, పిన్నమరాజు సన్నీ పాల్గొన్నారు.

సుబ్బారాయుడు ఆలయానికి విరాళం

భీమవరం(ప్రకాశం చౌక్): పట్టణంలోని శ్రీరాంపురం రోడ్డులోని శ్రీరామలింగేశ్వర స్వామివారి దేవస్థానం (సుబ్బారాయుడు దేవస్థానం) ఆలయ పునఃనిర్మాణానికి గురువారం పట్టణానికి చెందిన పెన్మెత్స విజయలక్ష్మి, కుటుంబ సభ్యులు పెన్మెత్స వెంకట రవివర్మ, కలిదిండి రామకృష్ణంరాజు, సుధారాణి రూ.11 లక్షల విరాళాన్ని ఆలయ ఈవో దండు వెంకటకృష్ణంరాజుకు అందించారు. అనంతరం ఆలయ అర్చకులు మోవ్వా శంకర్ అధ్వర్యంలో దాతలను సత్కరించారు.

కంప్యూటర్ల బహూకరణ

సాక్షి, భీమవరం: పట్టణంలో టీటీడీ ఆధ్వర్యంలోని శ్రీవెంకటేశ్వర బధిరుల ఉన్నత పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలని పాఠశాల సలహా సంఘం సభ్యుడు గాదిరాజు సత్యనారాయణరాజు అన్నారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన సలహాసంఘ సమావేశంలో మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు వినికిడి యంత్రాలను సమకూర్చాలన్నారు. అనంతరం డీఎన్నార్ కళాశాల అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు కంప్యూటర్లను కళాశాల ఉపాధ్యక్షుడు గోకరాజు పాండురంగరాజు చేతుల మీదుగా అందజేశారు. డీఈఓ ఆర్.వెంకటరమణ, ప్రిన్సిపాల్ జె.లక్ష్మీకాంతం, అకాడమిక్ ఇన్‌చార్జ్ ఎ.తిరుపతిరావు, స్పీచ్ థెరపిస్ట్ పి.పద్మనాభరాజు పాల్గొన్నారు.

ఉమ్మడి పౌరస్మృతిపై నిరసన ర్యాలీ

భీమవరం (ప్రకాశం చౌక్): ఉమ్మడి పౌరస్మృతిని రూపొందించడాన్ని కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని గరగపర్రు దళితులు డిమాండ్ చేశారు. గురువారం భీమవరం ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించి ఆర్డీవో దాసి రాజుకు, జేసీ ఎస్. రామసుందర్‌రెడ్డికి వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలిండియా క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ (ఏఐసీవైఎ) గరగపర్రు దళిత బాధితుల నాయకుడు అద్దంకి సురేష్ కుమార్ కర్తాక యేసు, యోహాను, పేతురు రమేష్, మహిళలు పాల్గొన్నారు.

పర్లమ్మ తల్లికి వెండి ఆభరణాల సమర్పణ

భీమవరం(ప్రకాశం చౌక్): పట్టణంలోని గొల్లవానితిప్ప రోడ్డులో వేంచేసియున్న శ్రీపర్లమ్మ తల్లి అమ్మవారికి వెండి ఆభరణాలను భక్తులు సమర్పించారని ఆలయ ప్రధాన నిర్వాహకులు బండి శ్రీనివాస్ తెలిపారు. నడిపూడి నాగబాబు, ధనలక్ష్మి దంపతులు వెండి కిరీటాలు, కాశీభట్ల నాగ వెంకటసత్యనారాయణ మూర్తి, సీతామహాలక్ష్మి దంపతులు వెండి పాదాలు. పళ సరోజ గాంధీ, రాజరాజేశ్వరి దంపతులు వెండి అభయహస్తం అందచేశారని తెలిపారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి ఆభరణాలను అలంకరించారు. శ్రీ పర్లమ్మ తల్లి 29వ జాతర వార్షికోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు.